ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 28 డిసెంబరు , 2025 | పేజీలు : 06

### సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ఎస్. రెడ్డికి పల్లా పరామర్శ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సిపిఐ నల్లగొండ పట్టణ కార్యదర్శి కర్ర సైది రెడ్డి మాతృమూర్తి కర్ర లక్ష్మమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి సైది రెడ్డి నివాసానికి వెళ్ళి లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ రెడ్డి,పట్టణ సహాయ కార్యదర్శి వి.లెనిన్ ఉన్నారు.

## జనవరి18న ఖమ్మంలో

# సిపిఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభ జయప్రదం చేద్దాం

### సిపిఐ నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశంలో జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి పిలుపు





**ప్రజాపక్షం/నల్లగొండ:** జనవరి18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి అని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగింది. సమావేశానికి జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిందని,దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని,దోపిడీవర్గాల నుంచి మానవ జాతి విముక్తి కోసం అనేక త్యాగాలు,వీరోచిత పోరాటలు చేసిన ఘనమైన చరిత్ర సిపిఐకే ఉందన్నారు.కమ్యూనిజం,ఎర్ర జెండా లేకపోతే ప్రజలకు రక్షణ కవచం లేదని,ఎప్పుడు ఏమైతుందోననే భయానక పరిస్థితులు ఉంటాయని తెలిపారు.ప్రధాని మోదీ,బిజెపి లాంటి తిరోగమనం,కార్పొరేట్లకు ఊడిగం చేసే సిద్ధాంతం కలిగిన వాళ్లు కమ్యూనిజం అంటేనే ఒక భూతంగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని,కమ్యూనిస్టులు ఉండకూడదని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని పెట్టుకున్నదన్నారు.పేదరికం లేకుండా చేస్తా మని చెప్పాల్సిన ప్రభుత్వం,2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలో అధికార పార్టీ విచ్చలవిడిగా డబ్బులు మద్యం,డబ్బులతో ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు కొనుగోలు చేసిన ప్రజలు మాత్రం ఆయా గ్రామాలలో సిపిఐకి సంబందించి 9మంది సర్పంచ్‌లను,14 ఉప సర్పంచ్‌లతోపాటు వార్డు సభ్యలను గెలిపించుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.గెలుస్తుందిన వారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు అవినీతి,అక్రమాలు జరగకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ సాగు కోసం రైతంగానికి ఇచ్చే యూరియా విషయంలో కొత్తగా తీసుకొచ్చిన యూరియా యాప్ పై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో యూరియా పొందడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నిరక్షరాసులైన రైతులకు స్మాట్ ఫోన్ ఎక్కడివి అని ప్రశ్నించారు.ఫోన్ ఉన్న రైతులకు సాంకేతికత సమస్యతో ఆన్లైన్‌లో యూరియా బుక్ కావడం లేదని ప్రభుత్వం పాత పద్దతిలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యూరియా అందించాలని డిమాండ్ చేశారు.సమావేశానికి తుమ్ము బుచ్చి రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రావణ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు ఉజ్జని యాదగిరిరావు,పబ్బు వీరస్వామి,బొల్లగిరి నర్సింహా,గురిజ రామచంద్రం,బంటు వెంకటేశ్వర్లు,నల్ప రాజు రామలింగయ్య,తీర్పారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సిపిఐ సర్పంచ్,ఉపసర్పంచ్‌లను పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి శనివారం జిల్లా కార్యాలయంలో శాలువాలతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.



## సస్పెండ్ చేసే వరకూ పోరాటం ఆగదు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** కర్ల రాజేష్ మృతికి కారణమైన ఎస్ఐ సురేష్ రెడ్డిని, పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆగదని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి సస్పెండ్‌ను అధికారికంగా ప్రకటించేంత వరకు నిరాహార దీక్షలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున కొనసాగుతూనే ఉంటాయని ప్రకటించారు. ఈ దీక్షకు సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు ఉంగరాల సైదా మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలచంద్రుడు, ఆరోన్, చింతిరాల గోపి, బొంగరాల వెంకటేశ్వర్లు, రామారావు, నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి



**ప్రజాపక్షం/మోతె :** గ్రామాల అబివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కరకాయలగూడెం, సర్వారం గ్రామాలలో వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఆయన సర్పంచ్‌లకు వార్డు సభ్యలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన గ్రామాలలో పార్టీలకు ప్రాధాన్యత లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి సహకరించుకోవాలని అర్హులైన పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజిత్ రెడ్డి, బాలకృష్ణ, శ్రీను, వార్డు సభ్యులు ఉమ, రమణ, మహేశ్వరి, గణేష్, వెంకన్న, రాము, సీత, తిర్మల రావు, మమత పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన సర్పంచ్

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని అన్నారిగూడెం గ్రామ సర్పంచ్ ఇంద్రాల సుప్రజ శ్రీనివాస్ పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించారు. పాఠశాలలో వసతులను పరిశీలించి పిల్లల హాజరు శాతంను తనిఖీ చేసి పిల్లలందరికి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, గ్రామవార్డు సభ్యులు పాల్గొన్నారు.



# సంపూర్ణ స్వాతంత్ర్యానికి నినదించిన ఏకైక పార్టీ సిపిఐ



**ప్రజాపక్షం/డిండి;** భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రహమంతాపూర్, డిండిలో తూం బుచ్చిరెడ్డి సిపిఐ జెండాలను ఎగరవేశారు. మండలంలోని మిగతా గ్రామ శాఖల్లో మండల కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శులు జెండాలను ఎగరవేశారు. ఈసందర్భంగా తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో 100ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ అని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, కేశవులు, శ్రీనయ్య, రహమంతాపూర్ సర్పంచ్ రాములమ్మ, నాయకులు సుందరమ్మ, వినయ్, గోవర్ధన్, శ్రీనయ్య, లింగమయ్య, సైదులు, గంగయ్య, శ్రీను, లక్మ్మారెడ్డి, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా పెన్షనర్ల సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గంలో కోదాడ నుంచి అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లు రాంబాబు , విద్యాసాగర్, రవీంద్రనాథ్ ఠాగూర్, శోభరాణి, పొట్టా జగన్‌మోహన్‌తో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలపై జరిగే పోరాటాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, హమీద్ ఖాన్, జానయ్య, వీరబాబు, భ్రమరాంబ, ఎస్‌దాని, బాలేమియా, హాజీనాయక్, గురవయ్య, పందిరి రఘువరన్, ప్రసాద్, తిరపతమ్మ పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** నూతనంగా ఎన్నికైన బిఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌లను మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ సన్మానించారు. ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, కూరెళ్ల సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, తుక్కాపురం సర్పంచ్ సంగేపాక శ్రీవాణి మహేష్‌లను మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, భాష బోయిన ఉప్పలయ్య, కోరె బిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, కోల సత్తయ్య, గుండెగాని సత్తయ్య, ఎండి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహహ్మాద్ జావీద్‌ను పరామర్శించిన చలమల్ల

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ జావీద్ తల్లి శనివారం మరణించారు. ఇట్టి విషయాన్ని పార్టీ నాయకుల ద్వార తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి శనివారం చండూరులో మృతురాలు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మహమ్మద్ జావీద్ , మండల కాంగ్రేస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గండు వెంకట్ గౌడ్ , పార్టీ నాయకులు పాలకూరి నాగరాజు, వంగూరి యాదయ్య, కిరణ్ , అనంత నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/ హాలియా:** మండల పరిధిలో గల పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొల్లు నరసింహారెడ్డి ఆయన వ్యక్తి విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేశారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో తాను ఈ సామాగ్రి అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ దాతలు ఇచ్చిన సహకారాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, వినోద పాల్గొన్నారు.





## అంగన్‌వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంగన్‌వాడి కేంద్రాల సేవలను సామాన్య, మధ్య తరగతి ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు చిలక రంగారెడ్డి, యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు దారం మల్లేష్‌యాదవ్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని ఈదులగూడెం అంగన్‌వాడి కేంద్రంలో సీడీపీవో రేఖల మమత ఆధ్వర్యంలో జరిగిన డిసెంబర్ నెల లెర్నింగ్ మేళాలో వారు పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో తమ పిల్లలను చేర్పించి ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పొందాలన్నారు. పిల్లలకే కాక గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు, దివ్యాంగుల ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పిల్లల తల్లులు మానస, వరలక్ష్మి , మమత, మౌనిక, చైతన్య, ధరణి, స్వాతి, అంగన్‌వాడి టీచర్లు బొందు పార్వతి, రామాంజమ్మ, రజిత, హెల్పర్లు వి.లక్ష్మి , గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రతి నాలుగో శనివారం నిర్వహించే ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌ను పట్టణంలోని ఇస్లాంపురం సెక్టార్ సుభాష్‌నగర్ అంగన్‌వాడి కేంద్రంలో సీడీపీవో ఆదేశాలమేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లు లత, నర్మద, చిన్నమ్మలు మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించే విద్య ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా పిల్లలకు ఆటపాటలతో తెలుగు, ఇంగ్లీషు మీడీయంలో విద్యను బోధించడం జరుగుతుందన్నారు. బిడ్డల ఎదుగుదల కుంటుపడకుండా ఉండాలంటే అంగన్‌వాడి కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి , చంద్రకళ, మంగమ్మ, తల్లిదండ్రులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఆటవస్తువులు బహుకరణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించి మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేయాలని మండల విద్యాధికారి భూక్య సైదా అన్నారు. శనివారం మండలం పరిధిలోని శ్రీనివాసపురం లోని ప్రాథమిక పాఠశాలకు గ్రామ వ్యాస్తవ్యుడు, రిటైర్డ్ టీచర్ పారుపల్లి చంద్రశేఖర్, లక్ష్మి భవాని దంపతులు విద్యార్థుల సౌకర్యార్థం 55వేల రూపాయల విలువ చేసే ఉయ్యాల, జారుడు బల్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను కొనియాడారు. విద్యార్థుల సంఖ్యను పెంచడానికి సహాయ సహకరాలు అందిస్తామని సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి, వార్డు సభ్యులు పాపారావు, అప్పారావు, సంజీవ్‌గాంధీ, రేణుక, ఉపేందర్, అరిబండి అప్పారావు, శివరామకృష్ణ, భ్రమరాంబ, వెంకటేశ్వరరావు, రమేష్‌రెడ్డి, కమల పాల్గొన్నారు.



## ఉచిత నట్టల నివారణ కార్యక్రమం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెలు, మేకలలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని శనివారం దూపహాడ్ గ్రామంలో నిర్వహించారు. గ్రామ పశుఆరోగ్య సంరక్షణలో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తూ, పశువులకు ఉచిత మందుల పంపిణీ కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దూపహాడ్ గ్రామ సర్పంచ్ నస్నెపంగు కమలమ్మ, మండల పశువైద్య అధికారి డాక్టర్ అనంతుల వెంకన్న, పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రులు సైదులు, నగేష్, రైతులు పాల్గొన్నారు.

## 108 వాహనం తనిఖీ



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రమైన గరిడేపల్లిలో 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా ఈ ఎంఈ శివరాం శనివారం తనిఖీ చేశారు. అంబులెన్స్ వాహనంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన మందులు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. 108 వాహనంలో ప్రమాదానికి గురైన వ్యక్తులకు అప్పటికప్పుడు ప్రాథమిక వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సరఫరా చేసే అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట 108 పైలట్ రవిబాబు, ఈఎంటి సరిత పాల్గొన్నారు.

## రావూరి రంగయ్య మెమోరియల్ క్లబ్ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/కోదాడ:** మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు రావూరి రంగయ్య మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో కోదాడ తహసిల్దార్ కార్యాలయానికి కంప్యూటర్, ప్రింటర్‌ను రావూరిరంగయ్య సతీమణి రావూరి లక్ష్మి అందజేశారు. గతంలో చిమిర్యాల గ్రామంలో వీధిలైట్లు, పోలీస్ స్టేషన్‌కు, ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలు అందజేసినట్లు తెలిపారు. రంగయ్య మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామన్నారు. కొత్త గురవయ్య, అప్పారావు, వీర ప్రసాద్, వీరబాబు ఉన్నారు.

## నట్టల నివారణ మందులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మూగజీవాలు, ముఖ్యంగా గొర్రెలకు నట్టల వల్ల కలిగే నష్టాన్ని పరిష్కరించాలంటే సకాలంలో జీవాలకు నట్టల నివారణ మందులు వాడాలని తిరుమలపూర్ గ్రామ సర్పంచ్ దొనికెన రేణుక వెంకటేష్ యాదవ్ గొర్రె కాపరులను కోరారు. శనివారం గ్రామంలో వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంగన్‌వాడి కేంద్రాల్లోనే విద్యార్థులకు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నామని సీడీపీవో రేఖల మమత అన్నారు. శనివారం ప్రకాశ్‌నగర్ అంగన్‌వాడి కేంద్రంలో బాల్యసంరక్షణ, విద్య కార్యక్రమంలో సీడీపీవో మమత పాల్గొని చిన్నారుల తల్లిదండ్రులకు ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి వివరించి మాట్లాడారు. అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలు ఆటపాటల ద్వారా ప్రీ స్కూల్ విద్యను నేర్చుకోవడం ద్వారా పిల్లల మానసిక అభివృద్ధి మంచిగా జరుగుతుందని, వారిలో సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందని వారికి వివరించారు. అదేవిధంగా అక్కడకు వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు వారి పిల్లలు తయారుచేసిన ప్రీస్కూల్ ఆక్టివిటీస్ ప్రదర్శించి వారికి చూపించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో



నిర్వహించే ప్రతి కార్యక్రమం, పౌష్టికాహారం గురించి అందరికి అర్థమయ్యేలా ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ లీలాకుమారి, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడి టీచర్ రాణి, హెల్పర్ సౌందర్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఐ కమిషనర్‌కు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కమిషనర్ దేశాల భూపాల్ వ్యక్తిగత పనుల నిమిత్తం మిర్యాలగూడకు రాగా స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న ఆయనను సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కొదుమూరి దయాకర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఎండి.కలీంలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఐ కమిషనర్ భూపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు న్యాయపరమైన పౌర సేవలు సకాలంలో అందించేలా ఆర్టీ కార్యకర్తలు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ సేవల్లో నిజాయితీ, జవాబుదారి పెంచాలని, బాధితులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ సల్మాన్, మిర్యాలగూడ కార్యదర్శి పిన్నం యాదగిరి, ఆలగడప గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ ఆరిఫ్‌పాషాలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ రోజు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన సరైంది కాదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** క్రిస్మస్ రోజు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన సరైంది కాదని, దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, మత స్వేచ్ఛపై పెరుగుతున్న ముప్పుపట్ల తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని నల్లాలబావి సెంటర్ వద్ద నియోజక వర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వం, స్వేచ్ఛ, మత స్వాతంత్రంపై మతోన్మాదులు దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఆర్టికల్స్ 25–28ల ద్వారా కలిగిన మతపరమైన హక్కులు ప్రజాశాంతి, ఆరోగ్యం, నైతికతకు లోబడి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ హక్కులను కాలరాస్తున్న పరిస్థితి నెలకొని ఉందని విమర్శించారు. నార్త్ ఇండియాలో మహిళలు, చర్చిలపై దాడులు తీవ్రమవుతున్నా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, మేధావులు, మీడియా మౌనంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు లేకపోవడాన్ని మతంపేరుతో దారి మళ్లిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా మనం రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడకపోతే అభివృద్ధి శూన్యమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోజెస్, బొక్క ఏలియా రాజు, వరికుప్పల మత్తయి, పంది మార్కు, బానోతు సుధాకర్, రెడ్డిపల్లి ప్రేమ్‌సాగర్, పుల్లూరు బోయాజ్, ధరావత్ మంగ్యానాయక్ పాల్గొన్నారు.



## నట్టల నివారణ మందుల పంపిణీ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** జీవాల ఎదుగుదలకు నట్టల నివారణ మందు తప్పనిసరి అని నోముల సర్పంచ్ పొట్ట బత్తుల జయమ్మవెంకటేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని నోముల గ్రామంలో గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందును తాపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంపకం దారులు తమ జీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.జీవాలకు వస్తున్న వ్యాధుల పట్ల అవగాహన కలిగి వాటికి ముందస్తుగా తగిన చికిత్స చేయించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి జే.రామ్ రెడ్డి,సిబ్బంది బి.దుర్గాప్రసాద్, పెంపకం దారులు, స్థానికులు పాల్గొన్నారు.





## సన్మాన కార్యక్రమం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఇటీవల దామెర భీమనపల్లి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్‌గా ఎన్నికైన జిల్లా అలివేలు,యలగపల్లి లింగయ్యలను జిల్లా పరిషత్ ఉన్నత,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్,ఉదావత్ లచ్చిరామ్ లు మధ్యాహ్నం భోజనం సమయంలో స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కాట్రావత్ ఫరంగి,గిరి వెంకటయ్య,సభావత్ వెంకట్ కుమార్ తదితరులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** బైర వెంకయ్య కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిలక్‌నగర్ అంబేద్కర్ కమిటి అధ్యక్షులు కోలపూడి యోహాన్ అన్నారు. శనివారం పట్టణంలోని 14 వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బైరం వెంకయ్య దశ దిన ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రెండువేల రూపాయలు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరం వెంకయ్య ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాకపోయిన ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకున్నాడని, వెంకయ్యకు 15 సంవత్సరాల క్రితం అంతుచిక్కని వ్యాధితో బాధపడుతూ మృతి చెందాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటి సభ్యులు దయాకర్, ఇమ్మానుయేలు, ఏసురత్నం, కళ్యాణ్, ఇర్మియ, పెద్ద దేవిడ్, అబ్రహం, సాగ ర్, కాంతయ్య, బాలస్వామి, మంగయ్య, సైదులు, సందీప్ పాల్గొన్నారు.

## ఎస్ఐ నరేష్ ప్రతిభకు గుర్తింపు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గరిడేపల్లి మండలంలో పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించి విధి నిర్వహణలో తన ప్రతిభను చాటుకున్న గరిడేపల్లి ఎస్ఐ నరేష్ పనితీరుకు ఉన్నతాధికారుల గుర్తింపు లభించింది. ఎన్నికల విధుల్లో సమర్థత, ముందస్తు ప్రణాళిక, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో శాంతిభద్రతలను కాపాడినందుకు జిల్లా ఎస్పీ కె.నర్సింహా ఎస్ఐ నరేష్‌కు క్యాష్ రివార్డు అందజేశారు. ఎస్ఐ చలిగంటి నరేష్‌కు క్యాష్ రివార్డు అందజేయడంతో మండల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సహకారంతోనే తనకు ఈ అవార్డు దక్కిందని తెలిపారు. తనతో పాటు స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది అందరికి ఈ ఘనత దక్కుతుందని అన్నారు.

## నేడు ఆచారి పుస్తకావిష్కరణ కరపత్రం విడుదల

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ తొలి దశ పోరాటయోధుడు, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అన్నభీమోజు మధనాచారి(ఆచారి) జ్ఞాపకార్థంగా తయారు చేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మారం శ్రీనివాసులు కోరారు. శనివారం స్థానిక మినీ రవీంద్రభారతిలో ఆదివారం జరిగే పుస్తకావిష్కరణ కరపత్రాన్ని విడుదల చేసి ఆయన మాట్లాడారు. ఈ పుస్తకావిష్కరణకు ప్రముఖులు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గడగోజు చంద్రశేఖర్, చేర్యాల వెంకటాచారి, మండలోజు సైదాచారి, శిరసనగండ్ల ఈశ్వరాచారి, మల్లిఖార్జునచారి, మధు, లక్ష్మీ నారాయణ, బీసీ సంఘాల నాయకులు మారం శ్రీనివాస్, జయరాజ్, తిరందాసు విష్ణు, పున్నా రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

**ప్రజాపక్షం/మునగాల:** గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని గ్రామ సర్పంచ్ బేతం లలిత రామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో తొలగించి మాట్లాడారు. గుట్టపై ఉన్న శ్రీలక్ష్మి నర్సింహ స్వామి దేవాలయంకు రహదారి నుండి గుట్ట వరకు మట్టి తొలించి దారిని బాగుచేస్తామని అన్నారు. వార్డు మెంబర్లు, నాయకులు నూకబత్తిని మధు, భూక్య లింగా, కేతావత్ వెంకటేశ్వర్లు, మాతంగి గురవయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని జోగ్యతండాలో గల సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల విద్యార్థులకు, మహిళలకు శనివారం కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నప్రసాద వితరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సమాజ సేవను అలవర్చుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల పట్టివేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని 1వ వార్డులో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఆ వార్డు ప్రజలు ఇటీవల వార్డు మెంబర్‌గా గెలిచిన బూడిద మంజుల మల్లేష్ యాదవ్ దృష్టికి తీసుకురావడంతో ఆమె శనివారం సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి సహాకారంతో వీధి కుక్కలను పట్టేవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పిలిపించి సుమారు 40 వీధికుక్కలను పట్టించి, గ్రామానికి దూరంగా తరలించడం జరిగింది. సమస్యను తీర్చడంతో వార్డు ప్రజలు వార్డు మెంబర్ బూడిద మంజుల మల్లేష్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని కొండాపూర్ సర్పంచ్ కొప్పుల వెంక టరెడ్డిని మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌ల ఫోరం అధ్య క్షుడిగా ఎన్నుకున్నారు. వెంకట్ రెడ్డిని పలువురు శాలు వాలతో సన్మానించారు.



# వెలిదండకు నూతన పిఎసిఎస్‌ను ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** వెలిదండ గ్రామాన్ని రాయిని గూడెం పిఎసిఎస్ నుంచి వేరు చేసి వెలిదండకు ప్రత్యేక నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని మలిదశ ఉద్యమకారులు జెఎసి కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, వెలిదండ సర్పంచ్ చెన్నగాని సాంబయ్యలు కోరారు. శనివారం నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలిదండ గ్రామంలో రైతుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో సాగుభూమి విస్తీర్ణం అధికంగా ఉందని, ప్రస్తుతం రాయినిగూడెం పిఎసిఎస్ పరిధిలో ఉండటం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు సకాలంలో అందక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిదండకు ప్రత్యేకంగా నూతన పిఎ




సిఎస్ ఏర్పాటు చేస్తే రైతులకు సేవలు మరింత సులభంగా అందుతాయని, వ్యవసాయ అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే నూతన సోసైటీని మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న, బెల్లంకొండ రఘు, కందుల వినోద్ పాల్గొన్నారు.

# రైతుభరోసా ఎగ్గొట్టేందుకే శాటిలైట్ సర్వే

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** రైతు బరోసా ఎగ్గొట్టేందుకే శాటిలైట్ సర్వే అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కానుండి రైతాంగానికి అంతులేని కష్టాలు తెచ్చిపెట్టిందన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో రైతాంగానికి ఇచ్చిన హామీలలో రెండు లక్షల రుణమాఫీ, రైతుబరోసా, 24 గంటల కరెంట్, రైతు భీమా మొదలగు ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల రైతులు అప్పులపాలై వడ్డీ వ్యాపారుల బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. కనీసం పంటలకు కావాల్సిన యూరియా కూడా సప్లయ్ చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఆనందంగా జీవించి, ఆర్థికంగా బలపడే అవకాశం కల్పిస్తే రెండేండ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎనలేని కష్టాలకు గురిచేసిందని రైతులుగోడు వెళ్ళబోసుకుంటున్నారని అన్నారు.

# ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలోని ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అమలవుతున్నందున ప్రాథమిక విద్యాబలోపేతానికి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వెంకన్న నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 వేసవిలో టీచర్స్ ట్రైనింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులకు ఈఎల్ఎస్ మంజూరు చేయాలని కోరారు. ఇటీవల జరిగిన 2, 3 విడతల్లో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సెలవుదినాలు ఉన్నప్పటికి విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసిఎల్ఎస్ మంజూరు చేయాలన్నారు. మారుమూల గ్రామంలోని విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని



ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించి ప్రాథమిక విద్య బలోపేతానికి సహకరించాలని కోరారు. అంతేకాకుండా ప్రాథమిక పాఠసాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ జిల్లా నాయకులు మహేశ్వరం నాగేశ్వర్‌రావు, గుండు ఆంజనేయులు, కస్తూరి కిషన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంతో టోల్‌ప్లాజా వద్ద రాస్తారోకో

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** నష్టపరిహారం చెల్లించాలంటూ కుటుంబ సభ్యుల ఆందోళ భారీగా రెండు కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్‌లో చిక్కుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ మాడుగులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శనివారం ఉదయం బొలెరో,పల్సర్ బైక్ ఢీకొని మండల కేంద్రానికి చెందిన యువకుడు కొండ నాగరాజు(30) అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు కలరు మాడులపల్లిలో టెంట్ హౌస్ వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. యువకుడి మృతికి గల కారణం సర్వీస్ రోడ్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు పెరిగాయని మాడ్గులపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున టోల్ ప్లాజా వద్దకు చేరుకొని రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల వలన అనవసరంగా ప్రజలు చనిపోతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు.టోల్ ప్లాజా సిబ్బంది వచ్చి తమకు నష్టపరి



హారం చెల్లించి హామీ ఇవ్వాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు పట్టుబట్టారు.స్థానిక ఎస్ఐ కృష్ణయ్య వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో అక్కడి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ట్రాఫిక్ ను విరివింపజేశారు.ట్రాఫిక్ లో మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ ఇరుక్కు పోయారు, నిరసన కార్యక్రమంలో మాడుగులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్,ఉప సర్పంచ్ మల్లెపల్లి వెంకన్న, సిపిఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునుగోటి యాదగిరి,నాయకులు పుల్లెంల నరసింహా, పుల్లెంల ఏడుకొండలు, శ్రీకర్ తదితర గ్రామస్తులు మద్దతు తెలిపారు.

## పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపనకు 140 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా,ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఈనెల 28న నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్ సెంటర్‌లో జెండా ఆవిష్కర ణ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్నా కైలాస్ నేత తెలిపారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలిగించడాన్ని నిరసిస్తూ గాంధీ చిత్ర పటాలతో గాంధీ విగ్రహం ముందు నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లాలోని మీమీ పట్టణాలు,మండలాలు, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ 140వ వార్షికోత్సవాన్ని, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## నట్టల మందుల పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని తుర్కలషాపురం, వంగాల గ్రామాలలో శనివారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ ఆధ్వర్యంలో సుమారు 7239 గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల మందులను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కూనగళ్ల లిల్లి గణేష్, చిప్పలపల్లి యాదమ్మ నర్సయ్య, ఉప సర్పంచ్‌లు పురుగుల సరిత మచ్చగిరి, జటంగి నాగరాజు, వార్డు సభ్యులు, గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, సాయి, నరేష్, రైతులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**ప్రజాపక్షం/గుండాల;** బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శనివారం బహుజన సమాజ్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గడ్డం వీరస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. బిసిల సమస్య దేశ సమస్యల అని కాన్షీరాం బహుజన సమాజ్ పార్టీని నెలకొల్పడం జరిగిందని, బిసిలకు ప్రస్తుతం 27 శాతం రిజర్వేషన్లు రావడానికి కారణం బహుజన సమాజ్ పార్టీ అని ఆయన తెలిపారు. మరోమారు 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడుతామని ఆయన అన్నారు.

## సర్పంచిగా గ్రామ సమగ్ర అభివృద్ధే నా కర్తవ్యం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఇంద్రియాల గ్రామ సమగ్ర అభివృద్దే నా కర్తవ్యమని ఆ గ్రామ సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఆయన శనివారం బీసీ అంగన్ వాడి కేంద్రంను సందర్శించి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెవల్లీ అశోక్, వెటర్ని డాక్టర్ రఘు కిషోర్, పశు వైద్య సిబ్బంది, గొర్రెల యజమాని దరావత్ మోతిరాం, రైతులు పావిరాల శంకరయ్య, బద్దం రఘుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.






## ఘన సత్కారం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని పొనుగోడు మేజర్ గ్రామ పంచాయతీకి జరిగిన ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీతో విజయకేతనం ఎగరేసి సర్పంచ్ పీఠాన్ని అధిష్టించిన కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద్‌రెడ్డి లను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు మలికంటి శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్ పోకల వెంకటయ్య, షేక్ మీరా, మండవ వీరయ్య, గంద్ర వెంకటరెడ్డి, బత్తిని శివ పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు సన్మానం



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని వావిలికోల్ గ్రామ సర్పంచ్ పేర్వాల రజిత జంగారెడ్డి, శాంతి గూడెం సర్పంచ్ చింతలపూడి భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కోలా వెంకట రమణమ్మ పిచ్చయ్యలను శాలువా, మెమోంటోలతో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలని సూచించారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** స్థానిక సంస్థల ఎన్నికలల్లో కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా 27 గ్రామ పంచాయతీలలో 23 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవడంతో శనివారం దేవరకొండలో నిర్వహించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన సభలో ఎంఎల్‌ఏ బాలునాయక్ కాంగ్రెస్ తరుపున గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**ప్రజాపక్షం/డిండి;** హాజ్యతండా గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ రాత్లావత్ జానకి జగన్, ఉప సర్పంచ్ అంగోత్ పరమేశ్వరి కిషన్‌నాయక్‌లను దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, నల్గొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డిలు శాలువా, మెమోంటోలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జాల్‌తండా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఇస్లావత్ రుక్కి చంద్రునాయక్, ఉప సర్పంచ్ కొర్ర దేశిలను ఎంఎల్‌ఏ బాలునాయక్, ఎంపి రఘువీర్‌రెడ్డిలు శాలువా, మెమోంటోలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





## పేద ప్రజల పక్షాన సిపిఐ రాజీలేని పోరాటాలు



**ప్రజాపక్షం/మునుగోడు:** భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటిగా పోరాటం చేసింది కేవలం సిపిఐ పార్టీ మాత్రమేనని,నాటి నుండి నేటివరకు పేదల పక్షాన నిరంతరం పోరాడుతున్నది కూడా సిపిఐ పార్టీ నేననిజిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి మండలంలోని ఎలగలగూడెం గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ 100ఏండ్ల ముగింపు బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో జనవరి18వ తేదీన జరుగుతుందని ఈసభకు అనివర్గాల ప్రజలు అధికసంఖ్యలో తరలిరవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి,గ్రామ శాఖ కార్యదర్శి తీర్పారి కృష్ణయ్య,కట్కూరి వెంకన్న,గోపగోని సైదులు,కట్కూరి లింగస్వామి, గోపగోని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షలలో ఎస్‌పిఆర్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/నకిరేకల్ :** శ్రీశ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఆర్ఎంఓ,సివిఆర్ ఎస్ఓ మాథ్స్,సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలలో ఎస్ పిఆర్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్య గౌడ్ తెలిపారు.పాఠశాలకు చెందిన ఎస్ ప్రజ్వల్ (3వ తరగతి),ఎం.కీర్తి(9వ తరగతి),డి.చరణ్ సాయి రామ్(8వ తరగతి),డి.సాయి భువనేశ్వర్(5వ తరగతి),ఎండి.ముసాధిక్యూ(4వ తరగతి) చెందిన విద్యార్థులు హైదరాబాదులో జరిగే ఫైనల్ లెవెల్ కు అర్హత సాధించారని,మరో 20 మంది ప్రశంస పత్రాలు,మెడల్స్ సాదించారని తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి,పాఠశాల విజనరీ శ్రీపతి రెడ్డి,పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివ రామకృష్ణ,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కోదాడ రూరల్ ఎస్ఐ సిహెచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ల ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ కింద పట్టుబడితే మోటారు వాహనాల చట్టం కింద కేసులు బుక్ చేయబడతాయన్నారు. నేరస్తులకు జరిమానాలతోపాటు జైలు శిక్షలు, నేరస్థుడి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడమే లేదా రద్దు చేయబడుతుందని సూచించారు. దీని ద్వారా దేశంలో ఎక్కడా డ్రైవింగ్ చేయడానికి అనర్హులవుతారన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెనర్స్‌లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ధకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బందిపెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి కథల పోటీల్లో మెరిసిన తాటికల్ బాలలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహించిన బాలల కథల పోటీల్లో నకిరేకల్ మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి పలు బహుమతులు సాధించారు.శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో బాలల కథల పోటీలో తాటికల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయం సాధించారు. సుంకరబోయిన సంజన రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి (రూ.2,500ల నగదు ప్రశంసా పత్రము జ్ఞాపి) చనగాని సాత్విక ద్వితీయ బహుమతి (రూ.2,000 నగదు, ప్రశంసా పత్రము జ్ఞాపి)తో పాటు పాఠశాలకు చెందిన పొల్లెగోని నాగసాయి, గాదగోని పూజిత, మన్నెం షామిలీ, చనగాని నందిని ప్రోత్సాహక బహుమతులు (రూ.500 నగదు ప్రశంసా పత్రము) గెలుచుకున్నారు.శనివారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ అడిషనల్ సెక్రటరీ పి శ్రీనివాస్,సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలా చారి, బాల చెలిమి సంపాదకులు వేద కుమార్,డాక్టర్ వి ఆర్ శర్మ,వేదాంత సూరి,గరిపల్లి అశోక్ తదితరుల చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు స్వీకరించారు. రాష్ట్రస్థాయి బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అభినందించారు.విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్చంద్ర, మార్త రాములు,డాక్టర్ సాగర్ల సత్తయ్య,నర్రా వెంకట్ రెడ్డి,లొట్లపల్లి కోటయ్య జానయ్య ఉన్నారు.




## 31న వేములకొండలో సిపిఐ జిల్లా కమిటీ సమావేశం


**ప్రజాపక్షం/మోత్కూర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కౌన్సిల్ సమావేశం ఈనెల 31న వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో శ్రీ మచ్చాద్రి ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9 గంటలకు జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఉదయం 11 గంటలకు జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం మోత్కూర్ సిపిఐ కార్యాలయంలో మాట్లాడారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు పాల్గొంటారని ఇది సమావేశ ప్రాధాన్యతను గమనించి సమయపాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కౌన్సిల్స్ కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని దామోదర్ రెడ్డి కోరారు.

## చేనేత ఇక్కత్ వస్త్రాల కళకు ముగ్ధులైన చీఫ్ జస్టిస్ ఆఫ్ చెన్నై



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాల కళను చూసి చీఫ్ జస్టిస్ ఆఫ్ చెన్నై పుష్ప సత్యనారాయణ మురిసిపోయి కార్మికుల ప్రతిభను అభినందించారు. సిఎంఓ కార్యాలయం ద్వారా శనివారం ఆమె కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి పోచంపల్లిని సందర్శించారు. చేనేత పరిశ్రమ కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మగ్గాలపై నేసిన వివిధ కళాకృతులు గల వస్త్రాలను తిలకించారు. హ్యాండ్లూమ్ సహకార సంఘంలో చేనేత ఇక్కత్ పట్టు వస్త్రాలను కొనుగోలు చేశారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకటరెడ్డి సిఐ రాములు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సు భాస్కర్ రెడ్డి కానిస్టేబుల్స్ ఆమె వెంట ఉన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ శనివారం విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్స రం విద్యార్థులను ఆహ్వానిస్తూ సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణంలా వైభవంగా జరిగాయి. విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను ప్రారంభించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన యువకుడు గోదుల లింగమల్లు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులకు ఏలూరి పార్వతి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ మూడు నగేష్‌తో కలిసి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్స మల్సూర్, మిక్కిలినేని సతీష్, చరమర్ల శ్రీధర్, తూము వెంకటేశ్వరరావు, ఓరోజు వెంకటాచారి, ఓరోజు మధు తదితరులు పాల్గొన్నారు.



## బోడ సుదర్శన్ సంస్కరణ సభకు కూనంనేని రాక

**ప్రజాపక్షం/మోత్కూర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ సంస్కరణ సభ ఈనెల 31న వేములకొండ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 22న హార్ట్ అటాక్‌తో మృతిచెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈనెల 31న వేములకొండ శ్రీ మత్స్యద్రి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూననేని సాంబశివరావు పాల్గొంటారని ఇట్టి సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దామోదర్ రెడ్డి తెలిపారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామానికి చెందిన భాదిని రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం రాములమ్మ కుమారుడు బాధిని ఎల్ల స్వామి సహచర మిత్రులు ఆ కుటుంబానికి రూ.27 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో బాదిని రాము,బొల్లికొండ సైదులు, దిండుగల రాము,మాచర్ల శ్రీను,రాచకొండ నవీన్,బాదిని స్వాతి,కోమటిరెడ్డి కృష్ణచైతన్య,రాచకొండ శరణ్య,దొంత రేణుక తదితరులు ఉన్నారు.

## ఎస్ఐని సస్పెండ్ చేయాలి




**ప్రజాపక్షం/మోతె :** దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి కారణమైన ఎస్ఐని సస్పెండ్ చేయాలని మోతె మండల ఎంఆర్‌పిఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాజేష్ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కాపుగల్లు పిహెచ్‌సి డాక్టర్‌గా యశ్వంత్‌కుమార్

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని కాపుగల్లు గ్రామ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యుడిగా డాక్టర్ యశ్వంత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో మోతెలో విధులు నిర్వహించి బదిలీపై కాపుగల్లు ప్రజావైద్యశాలకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల ఆరోగ్యం కోసం సిబ్బంది సహకారంతో నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నందున ప్రజలు ప్రభుత్వ వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో విధులు నిర్వహించిన డాక్టర్ ధర్మతేజ ఆర్బిఎస్కేకు వెళ్లడం జరిగింది.

## తవక్లాపూర్ ప్రజలకు పొన్నగంటి కళ్యాణలక్ష్మీ కానుక

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పొన్నగంటి కృష్ణయ్య ఆ గ్రామ పంచాయతీ ప్రజలకు ప్రమాణ స్వీకారం రోజున పొన్నగంటి కళ్యాణలక్ష్మి కానుక ప్రకటించారు. ప్రమాణ స్వీకారం నుండే అమలవుతుందని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు సర్పంచ్ కృష్ణయ్య. తవక్లాపూర్ గ్రామంలో పేద, ధనిక, కులాల, మతాల తేడా లేకుండా ఏ ఆడబిడ్డ పెళ్ళి జరిగినా పొన్నగంటి కృష్ణయ్య కళ్యాణ లక్ష్మి కానుకగా రూ. 5016లను కళ్యాణ కానుకగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ కానుక ప్రమాణ స్వీకారం నుండి మొదలవుతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఎవరు చనిపోయినా ఆ కుటుంబాలకు రూ. 3వేల చొప్పున ఇవ్వడం ఆనవాయితీగా జరుగుతుంది. గ్రామంలోని హైస్కూల్‌లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు సైతం కృష్ణయ్య ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు. కాగా సర్పంచ్‌గా గెలిపించిన ప్రజలకు సహకారం అందించాలని ఆడబిడ్డల వివాహానికి పొన్నగంటి కళ్యాణలక్ష్మి కానుక ఇవ్వనున్నట్లు సర్పంచ్ కృష్ణయ్య శనివారం ప్రజాపక్షం దినపత్రిక ప్రతినిధితో తెలిపారు.

## సర్పంచులకు ఎంపి చామల స్వీట్ బాక్స్‌లు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలంలోని 21 గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికకాబడి ప్రమాణ స్వీకారం చేసిన 21 మంది సర్పంచులకు పార్టీలకతీతంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన పంపిన స్వీట్ బాక్స్‌లను టీపీసీసీ సోషల్ మీడియా భువనగిరి నియోజకవర్గం కోకో ఆర్డినేటర్ గుత్తి బాల శంకర్ పోచంపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా ప్రభాకర్‌లు శనివారం అందజేశారు. ఈ మేరకు అధికారిక లెటర్ ప్యాడ్ పై ఆయన గెలిచిన సర్పంచులు నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారాలకై



కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తూ ప్రభుత్వం ద్వారా అందే నిధులను నిజాయితీగా అభివృద్ధికి వెచ్చించి గ్రామ సర్వతోముఖాభివృద్ధికై పాటుపడాలని సూచించి అభినందనలు తెలిపారు.

## 326 మంది మావోయిస్టుల లొంగుబాటు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 326 మంది మావోయిస్టులు లొంగిపోయారని ఎస్పి రోహిత్ రాజ్ తెలిపారు. ఈ మేరకు శనివారం 2025 మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పనితీరు ప్రశంసనీయం అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 9.65 శాతం నేరాలు పెరిగాయని, గత ఏడాది 5636 కేసులు నమోదు కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు 6180 కేసులు చేసినట్లు తెలిపారు. అదే విధంగా మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని, జిల్లా వ్యాప్తంగా రూ.28.54 కోట్ల విలువచేసే గంజాయి పట్టికున్నట్లు చెప్పారు. చోరీలకు సంబంధించి 307 కేసుల్లో రూ.3,75,10,691 సొత్తు ల్పోగారూ.1,21,99,297 లను రికవరీ చేసినట్లు, ఇందులో సీనియర్ పోలీసుల పాత్ర కీలకం అన్నారు. లోక్ అదాలత్ ద్వారా 20595 కేసులు పరిష్కారమయ్యాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ 15347




కేసులు, సైబర్ క్రైమ్ 196 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఇందులో 1824 కేసులు పరిష్కారానికి నోచుకున్నాయని, ఏడుగురికి జీవిత ఖైదు, ఇద్దరికి 20 సం. జైలు శిక్షణ, ఐదుగురికి పది సం. జైలు శిక్ష, ముగ్గురికి ఏడు సం. జైలు శిక్ష ఖరారు అయిందన్నారు. కాబోయే ఏడాదిలో సిబ్బంది మరింత పట్టుదలతో పనిచేసి జిల్లా పేరు ప్రతిష్టలను మరింత నిలబెట్టాలని, నేరాల అదుపులో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు డిఎస్‌పిలు, సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ ఆర్టిసి) ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు టిజిఎస్ ఆర్టిసి కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పి. సోలోమన్ తెలిపారు. శనివారం ఖమ్మం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పి. సోలోమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం అదనపు బస్సులు, రోజు వారి నడపాల్సిన బస్సులు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, జాతర విధులు నిర్వహించే ఉద్యోగులకు మౌలిక సదుపాయాల కల్పన, గత అనుభవాలపై చర్చించారు. ఈ సందర్భంగా సోలోమన్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరైన సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులకు ఎటువంటి రవాణా ఇబ్బందులు కలుగకుండా ఆర్టిసి ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయం చేసుకుని భక్తులకు సేవలు అందించాలన్నారు. భక్తులకు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. రోజు వారి బస్సులతో పాటు జాతర సమయంలో ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుంచి జాతరకు బస్సులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, అకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ సంపత్, డిపో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.






## శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక క్రిస్మస్

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని సికిందర్ నగర్‌లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ తిరుకుటుంబ మహోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని క్రిస్టియన్ సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక క్రిస్మస్ పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిషప్‌లు, మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, కాటెపల్లి, సికిందర్ నగర్, కొండాపురం, సర్పంచ్‌లు పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్ పాల్గొన్నారు.

పార్టీలో కోవర్టుల వల్లే అభ్యర్థి ఓటమి

## కోవర్టులను గుర్తించాం త్వరలోనే సస్పెండ్ చేస్తాం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నిర్వహించిన సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ హాజరై ఈ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నిలిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి ఓటమికి గల కారణాలను సమీక్షించి, ముఖ్యుల, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తీసుకున్న అనంతరం పూర్తి ఆధారాలతో త్వరలోనే (వారం రోజుల్లో) పార్టీలో ఉంటూ ప్రత్యర్థికి మద్దతుగా నిలిచిన వారిని పార్టీ నుంచి తొలగిస్తామన్నారు. నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉన్న తెలంగాణ బిక్షం, చిలువేరు (లారీ) బిక్షంలు స్వయంగా పదవుల నుండి వైదొలుగుతున్నట్టు ప్రకటించారు.

## మండల పూజలు ముగింపు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరిలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం మండల పూజలు ముగింపు కార్యక్రమం ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశం ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు నరేంద్ర శర్మచే మహిషాసుర సంహారం, అయ్యప్ప పడిపూజ, హవన పూర్ణాహుతి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు దిద్ది సత్యం గురుస్వామి, చీకటిమల రాములు గురు స్వామి, చందా మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/దేవరకొండ;** శనివారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో జరిగిన నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఎల్‌ఏ బాలునాయక్, నల్గొండ ఎంపి రఘువీర్‌రెడ్డిల చేతుల మీదుగా మండలంలోని కట్టా కొమ్ముతండా గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండునాయక్, ఉప సర్పంచ్ లక్ష్మి గోవింద్‌నాయక్‌లను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కిషన్, సుదర్శన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

